క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రానికి చెందిన పోతులపల్లి భగవంతు (60) ఇటీవల మృతి చెందాడు. కుటుంబ ఆర్థికపరిస్థితిని తెలుసుకున్న పట్టణ సగర సంఘం యువకులు పోగుచేసిన రూ.10వేల నగదును గురువారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదులను అందజేశారు. సగర సంఘంలో ఎవరికీ ఏ కష్టం వచ్చిన తాము అండగా ఉంటామని యువకులు భరోసానిచ్చారు. కార్యక్రమంలో పోతులపల్లి వినోద్‌సాగర్, అరుణ్‌సాగర్, నరేందర్‌సాగర్, రమేష్‌సాగర్, సురేష్‌సాగర్, చిన్ననాగన్న, చీర్లరాజు, క్యాసని కృష్ణ, ఫోటోగ్రాఫర్ రాజు, రాజ్‌కుమార్, రామాంజనేయులు, కె.సురేష్ తదితరులు ఉన్నారు.

మహిళలకు ఆరోగ్య పరీక్షలు



వనపర్తి రూరల్: స్వస్త్‌నారిశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం పెబ్బేరు పట్టణంలోని పీహెచ్‌సీలో వివిధ గ్రామాలకు చెందిన మహిళలకు, చిన్నారులకు డాక్టర్ శారద ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వ్యాధినిరోధక టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు. దగ్గు, ఆయసం ఉన్నవారికి ఎక్స్‌రే ద్వారా క్షయవ్యాధిని గుర్తించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లీలమ్మ, పార్వతి, స్వరూపరాణి, హెల్త్ అసిస్టెంట్ తిరుపతయ్య, నర్సింగ్ ఆఫీసర్ కృష్ణ, రాజేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు వైద్యశిబిరం

వనపర్తి రూరల్: స్వస్త్ నారి శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 20, 23, 25, 27, 28 వరకు వైద్యశిబిరం నిర్వహిస్తునట్లు మండల వైద్యఅధికారి ప్రవళిక గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రముఖ వైద్యులచే ఈ నెల 20న చిన్నపిల్లల వైద్యులు, 23న చర్మవ్యాధి నిపుణులు, 25న గైనకాలజిస్టు, 27న కంటివైద్యులు, 28న సైకాలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. పట్టణ, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో మహిళలకు మాత్రమే వైద్యపరీక్షలు చేస్తారని ఆమె తెలిపారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు



వీపనగండ్ల: ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వరలక్ష్మి అన్నారు. గురువారం తూముకుంట ఇసుకరీచ్‌ను సందర్శించిన ఆమె రెండు ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఇందిరమ్మ ఇళ్లకు అనుమతి తీసుకోవాలని, ఇతర అవసరాలకు ఇసుకను తరలిస్తే ట్రాక్టర్ యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

మెళకువలు పాటించాలి

వీపనగండ్ల: ఆయిల్‌పాం తోటల పెంపకంలో రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తే అధిక లాభాలను పొందవచ్చునని కృషివిజ్ఞాన కేంద్రం (ఎస్‌వికే) శాస్త్రవెత్త సురేష్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ఆయిల్‌తోటలను సందర్శించి సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల ఉద్యానశాఖ అధికారి కృష్ణ పాల్గొన్నారు.

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

కొత్తకోట రూరల్: రైతులకు సబ్సిడీపై ఇస్తున్న వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఏడీఏ దామోదర్ తెలిపారు. రైతులు ఎస్‌ఎంఏఎం పథకంలో భాగంగా మండలానికి మొదటి విడతలో పరికరాలు రొటోవేటర్స్, బ్రష్‌కట్టర్, కల్టివేటర్స్/కేజ్‌వీల్స్, సీడ్ కమ్ ఫర్టి డ్రిల్, చేతిపంపులు, బ్యాటరీ పంపులు, పవర్ స్ప్రేయర్స్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 20 వరకు ఉంటుందన్నారు. రైతులు దరఖాస్తు జతచేసి సంబంధిత క్లస్టర్ ఏఈవోలకు అందజేయాలని సూచించారు.

స్తంభాల తొలగింపు

అమరచింత: మున్సిపాలిటీలోని 4వ వార్డులో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాన్స్‌కో లైన్‌మెన్ జగదీశ్ తెలిపారు. వర్షం వచ్చినప్పుడు షాక్ కొట్టడం వంటి సమస్యలతో వార్డు ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులు వచ్చాయన్నారు. స్తంభాలను తొలగించి సమస్యను పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో అలీపాషాతో పాటు పలువురు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం.. అస్తవ్యస్తం



పెబ్బేరు-కొల్లాపూర్ వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త

- మండలం కేంద్రం చిన్నంబావిలో పేరుకుపోయిన చెత్త
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

చిన్నంబావి: పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో మండల కేంద్రప్రజలు తీవ్రఇక్కట్లు పడుతున్నారు. మండల కేంద్రంలో రోడ్డు పక్కనే చెత్తచెదారం డంప్ చేస్తుండటంతో అక్కడ మిని డంపింగ్‌యార్డులు దర్శనమిస్తున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో చెత్త చెదారం కనబడకుండా చేస్తున్నామని గొప్పలకు పోతున్న అధికారులు క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదు. మండలకేంద్రంలో ఎక్కడ చూసి మద్యంసీసాలు, చెత్తచెదారం కుప్పలే దర్శనమిస్తున్నాయి. రోజుల తరబడి తొలగించకపోవడం, రోడ్డుపక్కనే వ్యర్థాలను వేస్తున్న పట్టించుకోకపోవడంతో మండల కేంద్రలోని ప్రధాన రహదారులు కంపుకొడుతున్నాయి.

ఎటుచూసిన చెత్తకుప్పలు

మండల కేంద్రంలో రెండు వైన్స్ దుకాణాలు ఉన్నాయి. పెబ్బేరు-కొల్లాపూర్ ప్రధానరోడ్డుపై ఉన్న దుకాణం పక్కనే చెత్త పేరుకుపోయి డంపింగ్ యార్డును తలపిస్తోంది. ఇంకా చిన్నంబావిలో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు ఉండటంతో ఆ దుకాణాల యజమానులు రోడ్డుపక్కనే ఖాళీ మద్యంసీసాలు, చెత్తను వేస్తున్నారు. వాటిని నిత్యం శుభ్రం చేసుకోవాలని సూచించాల్సిన అధికారులు పత్తా లేకుండా పోవడంతో మినిడంపింగ్ యార్డుల దర్శనమిస్తున్నాయి.

పట్టించుకోని అధికారులు ..

రాష్ట్ర ప్రభుత్వం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం వంటి కార్యక్రమాలు పేరుకే నిర్వహిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇంటింటికీ వెళ్లి చెత్తచెదారం, ఖాళీ మద్యం సీసాలు, పాతటైర్లు, నీటినిల్వ వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు పత్తా లేకుండా పోయినట్లు కనిపిస్తోంది. ప్రత్యేకంగా దుకాణాల వద్దకు వెళ్లి వారికి ప్రత్యేక అవగాహన కల్పించాల్సిన పంచాయతీ సిబ్బంది సైతం పట్టించుకోవడం లేదు. నిత్యం వివిధ పనుల కోసం మండలానికి వచ్చే ప్రజలకు దుర్వాసనతో నానా తంటాలు పడుతున్నారు.

చెత్త తొలగించాలి



గతంలో పచ్చదనం-పరిశుభ్రత వంటి కార్యక్రమంతో మండలకేంద్రంలో పారిశుద్ధ్యం లోపం లేకుండా చేశారు. కానీ ఇప్పుడు ఎక్కడ పడితే ఎక్కడ చెత్త వేస్తున్నారు. దుకాణాల వద్ద ఖాళీ మద్యంసీసాలు, చెత్తతో దుర్వాసన వెదజల్లడం ఇబ్బంది కలిగిస్తోంది.

–స్వామి, కాలురు గ్రామం

చర్యలు తీసుకుంటాం

మండలకేంద్రంలో కొంత పారిశుద్ధ్యలోపంపై ఫిర్యాదు వచ్చాయి. వెంటనే చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించా. దుకాణాల వద్ద విచ్చలవిడిగా చెత్త వేస్తే వారిపై చర్యలు తీసుకుంటాం. పారిశుద్ధ్య లోపంపై కఠినంగా వ్యవహరిస్తాం.

–రామస్వామి, ఎంపీడీఓ, చిన్నంబావి



మండలకేంద్రంలో ఓ దుకాణం వద్ద చెత్త

యూరియా కోసం రైతుల ఆందోళన



పాన్‌గల్ సింగిల్‌విండో కార్యాలయం ఎదుట రైతుల రద్దీ

వనపర్తి రూరల్: మండలంలోని పెద్దగూడెం గ్రామంలో సింగిల్‌విండో కేంద్రంలో, పెబ్బేరు మండలంలోని సూగూరు రైతువేదిక దగ్గర గురువారం యూరియా విక్రయిస్తున్నారని రైతులకు సమాచారం తెలియడంతో రైతులు భారీసంఖ్యలో కేంద్రాల వద్ద చేరుకున్నారు. గతంలో ఇచ్చినవారికే యూరియాను ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కేంద్రాలకు రైతులకు సరిపడే యూరియా రావడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. సరిపడా యూరియా వస్తుందని అధికారులు చెబుతున్నారు. కానీ యూరియా ఎక్కడికి పోతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. పంపిణీ దగ్గర అధికారులు పర్యవేక్షణ లేదన్నారు. కేంద్రాల దగ్గర యూరియా దొరికిన రైతులు సంతోషం, దొరకని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇచ్చిన వారికే ఇస్తే మాకెప్పుడు ఇస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు.



పెద్దగూడెం విండో కార్యాలయం వద్ద క్యూలైన్

పాన్‌గల్‌లోనూ..

పాన్‌గల్: రైతులకు యూరియా కష్టాలు తీరడం లేదు. గురువారం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయానికి 220 బస్తాల యూరియా వచ్చిందని విషయం తెలుసుకున్న రైతులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. వారం కిందట టోకన్లు తీసుకున్న రైతులు, కొత్తవారు పెద్దసంఖ్యలో గుమికూడటంతో గందరగోళం నెలకొంది. ముందు టోకన్లు ఉన్న రైతులకు పంపిణీ చేస్తామని పోలీసులు, వ్యవసాయ అధికారులు తెలుపడంతో రైతులు శాంతించారు. ఇంకా రెండు వేలకుపైగా టోకన్లకు యూరియా పంపిణీ చేయాల్సి ఉందని.. అధికారులు స్పందించి పెద్దమొత్తంలో తీసుకొచ్చి ఇబ్బందులు తొలగించాలని రైతులు కోరుతున్నారు.



సూగూరులో రైతువేదిక దగ్గర రైతులు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం



చిన్నంబావి స్వచ్ఛభారత్‌లో నాయకులు



ఖిల్లాఘనపురంలో...

చిన్నంబావి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదామని బీజేపీ రాష్ట్ర నాయకుడు ధారాసింగ్ అన్నారు. గురువారం మండలంలోని బెక్కం గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛభారత్ శక్తి' కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధారాసింగ్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు చిన్నమల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, గోపినాయుడు, సాయిప్రణీత్‌గౌడ్, నారాయణ, రాము, హరికాంత్ పాల్గొన్నారు.

పీఎం నరేంద్రమోదీ ఆదర్శప్రాయుడు

ఖిల్లాఘనపురం: పీఎం నరేంద్రమోదీ ప్రతిఒక్కరికి ఆదర్శప్రాయుడని బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి కరణ్, మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిబాబుగౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా ఇంచార్జి అధ్యక్షుడు ఆశన్న, విక్రం అన్నారు. గురువారం పీఎం నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా మండలకేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధానరోడ్డుకు స్వచ్ఛభారత్ నిర్వహించారు. బెస్తగేరి అంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో పిచ్చిమొక్కలను తొలిగించారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో స్వచ్ఛభారత్

వనపర్తి రూరల్: శ్రీ రంగాపురం మండల బీజేపీ ఆధ్వర్యంలో గురువారం శేరుపల్లి గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్దన్, కార్యకర్తలతో కలసి ఆలయ పరిసరాల్లో చెత్తను సేకరించి బయట పారబోశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎల్లస్వామియాదవ్, విరాట్ నాయుడు, నరేష్‌యాదవ్, చరణ్‌నాయుడు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



వీపనగండ్ల: ఎన్నికల సమయంలో పెన్షన్‌దారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు మీసాల రాజశేఖర్, నాయకులు నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలో మాట్లాడుతూ.. ఈ నెల 22వ తేదీన కొల్లాపూర్‌లో నిర్వహించే దివ్యాంగుల చేయూత పెన్షన్‌దారుల సమావేశం ఉంటుందన్నారు. కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో రవివర్మ, విష్ణు, లక్ష్మణ్, రాముడు, పాల్‌ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ఎస్‌ఐ పూజలు



ఆత్మకూర్: పట్టణ రెండో ఎస్‌ఐ విధులు నిర్వహిస్తూ బదిలీపై శ్రీరంగాపురం వెళ్తున్న హిమబిందు రాథోడ్ గురువారం స్థానిక సాయిబాబ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యదర్శి దివాన్జీ ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో పూజారులు శేషవస్త్రాలతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీలను అవమానిస్తే తగిన బుద్ధి చెబుతాం

కొత్తకోట రూరల్: బీసీలను అన్ని రాజకీయ పార్టీలు తగిన గౌరవం ఇవ్వడం లేదని, బీసీలను అవమానపరిస్తే రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ గౌనికాడి రాములుయాదవ్ హెచ్చరించారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా గద్వాల జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు నాయుడుని వేదికపైకి పిలువకుండా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అవమానించాడన్నారు. వ్యతిరేకిస్తూ గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అగ్రకులాల పెత్తనం నేటికీ కొనసాగుతుందని, బీసీలపై దాడులు జరుగుతున్నాయని, రానున్నరోజుల్లో అన్ని రాజకీయ పార్టీలకు బీసీల సత్తా ఏంటో చూపిస్తామన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఆత్మకూర్: ప్రభుత్వ ఆ స్పత్రుల్లో విధులు నిర్వహిస్తు న్న వైద్యకార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న ఆరునెలల వేతనా లను వెంటనే చెల్లించా లని ఏఐటీయూసీ రాష్ట్రకార్య దర్శి సురేష్ అన్నారు. గు రువారం స్థానిక కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లో వైద్యాకార్మికులతో కలసి నిరసన తెలిపా రు. తెలంగాణ వైద్యవిధానపరిషత్ కార్మికులు ఏళ్ల తరబడి కనీస వేతనాలకు నోచుకోక వెట్టిచాకిరి చే స్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరు నెలలుగా సంబంధిత కాంట్రాక్టర్ వెంకటయ్య వేతనాలు ఇ వ్వకపోవడంతో కార్మికులు అప్పులపాలు అవుతున్నారన్నారు. ఇచ్చేది రూ.11వేలు వేతనమైతే అందులోంచి రూ.1500 తగ్గిస్తు ఇస్తున్నారని వెంకట య్య ఏజేన్సీని వెంటనే రద్దు చేయాలన్నారు. కార్మికులకు జీఓ ప్రకారం రూ.12,093 వేతనాలు చెల్లించాలని కోరారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వైద్యాధికారి హర్షవర్ధన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తార్, బాలరాజు, శ్రీకాంత్, అరు ణ్, శైలజ, బాలకిష్టమ్మ, నాగమ్మ, పార్వతమ్మ, మైనొద్దీన్, తిరుపతమ్మ, చెన్నమ్మ ఇతర కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వైద్యాధికారికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు,

మహిళ అదృశ్యం.. కేసు నమోదు

వనపర్తి రూరల్: జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళ అదృశ్యమైన ఘటన గురువారం చోటు చేసుకున్నది. ఎస్‌ఐ హరిప్రసాద్ కథనం మేరకు.. పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లి గ్రామానికి చెందిన కాటం రాజేశ్వరి 9 నెలల కుమారుడు యశ్వంత్ ఆరోగ్యం బాగలేకపోవడంతో అత్త బాలచంద్రమ్మతో కలిసి వనపర్తిలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చూయించుకొని బస్టాండ్‌కు వచ్చారు. అత్త బాలచంద్రమ్మ బస్టాండ్‌లోని వాష్‌రూంకు వెళ్లి వచ్చి చూడగా కోడలు కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. వెంటనే కుమారుడు కాకం శివుడికి ఫోన్ చేసి చెప్పగా, అతను కూడా వనపర్తి వచ్చి వెతికాడు ఆచూకీ లభించలేదు. భర్త శివుడికి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్‌ఐ తెలిపారు.



రాజేశ్వరి (ఫైల్)

వ్యాసరచన పోటీలు



డ్రాయింగ్ వేసిన విద్యార్థినులు

వనపర్తిటౌన్: పీఎం నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ ఆధ్వర్యంలో ఎస్‌వీఎంఆర్ డిగ్రీ కళాశాలలో సేవాపక్షం-25లో భాగంగా చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మహిళామోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కల్పన, ప్రిన్సిపాల్ నాగరాజు, జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ, జిల్లా కార్యదర్శి సరోజ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు శిక్షణ

వనపర్తి రూరల్: పెబ్బేరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు పోషన్-బి, పడాయి-బిపై 3 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం శిక్షణకు జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారి సుధారాణి హాజరై అవగాహన కల్పించారు. అక్టోబర్ 2వరకు పోషణ మాసోత్సవం కొనసాగుతుందని.. ప్రతికేంద్రంలో ఉపాధ్యాయులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



క్రీడలతో మానసిక ఉల్లాసం

వీపనగండ్ల: క్రీడల నిర్వహణతో విద్యార్థుల్లో మానసిక ఉత్తేజాన్ని ఇస్తాయని ఎంఈఓ నర్సింహ, ఎస్‌ఐ కే.రాణి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న అండర్-17, అండర్-14 క్రీడల పోటీలను వారు ప్రారంభించారు. మండలంలోని 8 ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. కబడ్డీలో వీపనగండ్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానాన్ని పొందగా, రెండో స్థానాన్ని కల్వరాళ్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. కోకో బాలికల విభాగంలో తూముకుంట మొదటిస్థానం, వీపనగండ్ల బాలికలు రెండోస్థానంలో నిలిచారు. క్రీడల నిర్వహణ కోసం మండలకేంద్రానికి చెందిన ముంతమల్లయ్యయాదవ్, గోవర్ధనగిరి గ్రామానికి చెందిన భాను ప్రకాష్‌రెడ్డి ఆర్థికసాయాన్ని అందించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం భానుప్రకాష్, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడలు

పాన్‌గల్: మండలంలో మూడురోజులపాటు మండలస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ పోటీలు గురువారం ముగిశాయి. మండలంలోని పలు ఉన్నత పాఠశాలలకు చెందిన క్రీడాకారులు ప్రతిభ చాటి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంలు నాగలీల, విజయలక్ష్మి, పీడీలు శ్యామలా, శ్రీదేవి, పద్మ,గోవింద్, పీఈటీలు ఉమామహేశ్వర్‌రెడ్డి, మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గత రెండు రోజులుగా నిర్వహించిన మండలస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు గురువారం ముగిశాయి. మదనాపురం మార్కెట్ యార్డుచైర్మన్ ప్రశాంత్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కుమార్, మేస్త్రి శ్రీనివాసులు, పి.కృష్ణారెడ్డి, ఎస్‌జే.బోయేజ్, సీడీసీ మాజీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, అమరేంద ర్‌రెడ్డి, సూర్యచంద్రశేఖర్ పాల్గొన్నారు.

విజేతల వివరాలు..

అండర్-17 బాలుర కబడ్డీలో 1వ బహుమతి అమడబాకుల మోడల్ స్కూల్, 2వ బహుమతి ప్రభుత్వ జెడ్పీహెచ్‌ఎస్ కొత్తకోట. అండర్-17 బాలుర వాలీబాల్ మొదటి బహుమతి అమడబాకుల మోడల్ స్కూల్, 2వ బహుమతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తకోట, బాలుర కోకో మొదటి బహుమతి ఆర్‌బీవీఆర్ స్కూల్, 2వబహుమతి ప్రభుత్వ హై స్కూల్, కొత్తకోట, అండర్-17 బాలికల కబడ్డీ మొదటి బహుమతి జెడ్పీహెచ్‌ఎస్ పాలెం, 2వ బ హుమతి ఎస్సీ బాలికల గురుకులపాఠశాల. బాలికల వాలీబాల్ మొదటి బహుమతి జెడ్పీహెచ్‌ఎస్ అమడబాకుల, 2వ బహుమతి జెడ్పీహెచ్‌ఎస్ పా లెం, బాలికలకోకో మొదటిబహుమతి ఆర్‌బీవీఆర్ స్కూల్, 2వబహుమతి అమడబాకుల కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు విజేతలుగా నిలిచారు.



పాన్‌గల్: జిల్లాస్థాయికి ఎంపికైన బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు



వీపనగండ్లలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు



కొత్తకోటలో బహుమతులు అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్

అవార్డు గ్రహీత సతీష్‌యాదవ్‌కు సన్మానం



సతీష్‌యాదవ్‌ను సన్మానిస్తున్న నాయకులు

వనపర్తి విద్యావిభాగం: అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు, సమాజసేవలో డాక్టరేట్, గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత డాక్టర్ సతీష్‌యాదవ్‌ను ప్రజలు, మిత్రులు సన్మానించారు. బహుజన సమాజవాది పార్టీ, విజ్ఞానదర్శిని సభ్యులు, పానగల్ మండల సామాజిక సేవాసభ్యులు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, బంజారా విద్యార్థిసంఘం వారు సతీష్‌యాదవ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో బీఎస్పీ అధ్యక్షుడు గూడెం ఎల్లస్వామి, అసెంబ్లీ ఇంచార్జి మండ్లమైబూస్, బొల్లి ఆదం రాజ్ బంజారా విద్యార్థిసంఘం రాష్ట్రఅధ్యక్షుడు శివ నాయక్, వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్, గాయత్రి ఎడ్యుకేషన్ ట్రస్ట్ అధినేత టీపీ కృష్ణయ్య, మాజీ ఎక్సైజ్ ఏఎస్‌ఐ భగవంత్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, దేశి ఆశన్న ఉన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

వనపర్తి రూరల్: ద్విచక్ర వాహనం ఢీ కొని వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన గురువారం పెబ్బేరు మండలంలో చోటు చేసుకున్నది. ఎస్‌ఐ యుగేంధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన వీరపోగు కృష్ణయ్య గురువారం ఉదయం 5 గంటలకు రోజు మాదిరిగా ఇంటినుంచి నడక చేస్తూ గుమ్మడం క్రాస్‌రోడ్డు వైపు చేస్తున్నారు. మార్గమధ్యలో అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన రాములు పొలం దగ్గర యాపర్ల గ్రామానికి చెందిన మంగలిబాబు ద్విచక్రవాహనంపై అతివేగంగా వస్తూ వెనుకనుంచి కృష్ణయ్యను ఢీకొని తలకు, నడుముకు బలమైన రక్తగాయాలయ్యాయి. గ్రామానికి చెందిన వ్యక్తి చూసి అతడి తమ్ముళ్లు వీరబాబు, ధర్మేంద్రకు సమచారం ఇచ్చారు. వెంటనే వారు వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జిల్లా వైద్యుల సూచనమేరకు ప్రభుత్వ ఆస్పత్రి నుంచి హైదారాబాద్ నీమ్స్‌కు తరలించారు. తమ్ముడు ధర్మేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.